

www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శుక్రవారం 28, జూన్ 2024 పేజీలు : 4

## ప్రభుత్వం పథకాలకు అందించే

# ప్రతి పైసా ప్రజలదే..

- రాష్ట్రంలో మంచి నీటి పథకం అంటూ గత ప్రభుత్వం 50 వేల కోట్లు ఏం చేసింది...?
- కొత్తగూడెం,పాల్వంచ కలుపుతూ కార్పొరేషన్, ఐటి హబ్ ఏర్పాటు కు కృషి చేస్తా ఉప ముఖ్యమంత్రి : భట్టి విక్రమార్క
- తెలంగాణకు రావాల్సిన నిధులను సాధించడమే లక్ష్యం మంత్రి : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ప్రజలు కన్న కలలు, అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉంది మంత్రి: తుమ్మల నాగేశ్వరరావు
- గత ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు మంత్రి : పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కార్పొరేషన్ ఏర్పాటు కు జిల్లా కు అన్ని అర్హతలు ఉన్నాయి కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు
- సుమారు 130 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కొత్తగూడెం, పాల్వంచ ను కలుపుతూ కార్పొరేషన్ కు కృషి చేస్తా ఉప ముఖ్యమంత్రి: భట్టి విక్రమార్క





అమృత్ 2.0 పథకం కింద కొత్తగూడెంలో మంచినీటి సరఫరా,బైపాస్ రోడ్డు వద్ద నాలుగు కోట్ల రూపాయలతో డ్రైనేజ్ అభివృద్ధి పనుల కోసం రూ. 130 కోట్లతో ఏర్పాటు చేయనున్న పథకానికి ప్రారంభించేందుకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని తో కలిసి గురువారం శంకుస్థాపనలు చేశారు. హెలికాప్టర్ ద్వారా కొత్తగూడెం చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను జిల్లా ఎస్పీ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

- భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్

2లో..







- విభజన హామీ తుంగలో, యువత ఆశలు ఆవిరి...
- ఉక్కు హామీకి తుప్పు పట్టిందా...
- వివక్షకు పరాకాష్ట బయ్యారం ఉక్కు...
- ఈసారైనా ఉక్కు పరిశ్రమ ఊసెత్తెన...
- అబద్ధాలను అందంగా చెబితే ప్రజలు నమ్మరు...

2లో





## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం

అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

2లో..

ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్): జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేసినట్లు అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో ధరణి దరఖాస్తుల పరిశీలన చేపట్టారు.





# ప్రభుత్వం పథకాలకు అందించే ప్రతి పైసా ప్రజలదే..






(మొదటి పేజీ తరువాయి)

కొత్తగూడెం పాల్వంచ ను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్ కు పరిశీలన చేసి కార్పొరేషన్ ఏర్పాటు కు కృషి చేస్తానని,ప్రభుత్వం పథకాలకు అందించే ప్రతి పైసా ప్రజలదేనని, రాష్ట్రంలో మంచి నీటి పథకం అంటూ గత ప్రభుత్వం 50 వేల కోట్లు ఏంచేసిందని ప్రశ్నించారు. ఇక్కడ పెద్ద ఎత్తున ఉన్న యువత భవిష్యత్తు దృష్ట్యా ఐటి హబ్ ఏర్పాటు కు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హామీ ఇచ్చారు.

**భూ సేకరణ అంశాలను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది మంత్రి : వెంకట్ రెడ్డి**

భద్రాద్రి జిల్లా లోని అన్ని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవాలకు వచ్చే గర్భిణీలు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని, ప్రసూతి ఆసుపత్రుల్లో ఎయిర్ కండిషన్ ఏర్పాటు కు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులను సాధించడమే తమ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ రహదారుల ప్రాజెక్టుల విషయమై దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించానని, జాతీయ రహదారులకు సంబంధించి గత అయిదేళ్లలో తెలంగాణకు అతి తక్కువ నిధులు వచ్చాయని, భూసమీకరణ, ఇతర అంశాలను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని, దాంతో పనులు ఆగిపోయాయని తిరిగి రాష్ట్ర అభివృద్ధి గాడిలో పెట్టడం తమ లక్ష్యమన్నారు.

**సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఎత్తి పోసే కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది : మంత్రి నామ నాగేశ్వరరావు**

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ ఆకాంక్ష మేరకు తెలంగాణ ప్రజలు సోనియాగాంధీ కి బహుమతిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు మద్దతిచ్చారని, ప్రజలు కన్న కలలు అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉందని , ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్న, విభజన సమస్యలున్నా , కేంద్ర ప్రభుత్వంతో చేయాల్సిన కార్యక్రమాలు ఉన్నా అభివృద్ధి పనులు అగవని, గతంలో నేను రోడ్లు భవనాల శాఖ మంత్రి గా పని చేసిన సమయంలో, మన జిల్లాకు జాతీయ రహదారి నిర్మాణం చేసి అభివృద్ధి సాధినాచనని, నాకు మళ్ళీ అవకాశం కల్పించిన జిల్లా ప్రజలకు కృతజ్ఞతలని, జిల్లా రైతాంగం కోసం సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఎత్తి పోసే కార్యక్రమానికి అంకురార్పణ జరిగిందని, సీతారామ ప్రాజెక్టు మరింత అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడిగిందే తడవుగా మరిన్ని నీదులు సమకూర్చి రైతాంగానికి నీళ్లు అందించేందుకు చర్యలు చేపట్టారని ,మంత్రి భట్టి విక్రమార్క రోశయ్యను మించిన రాజనీతిజ్ఞులని ఎలాగైనా నిధులు సమకూర్చి తెస్తాడాని మీరు పనులు మొదలు పెట్టండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు మేరకు పనులు మెదలు పెట్టమని , ముఖ్యమంత్రి సూచించనలతోనే మొదటి విడతలోనే ఒక మోటార్ ను ప్రారంభించి నీళ్లు వదలడం జరిగిందని ,త్వరలోనే మిగతా మోటర్లకు ప్రారంభించి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ పంటలకు గోదావరి జలాలు భట్టి గారి నియోజకవర్గాని తాకాలని భగవంతుని కోరుకుంటునన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆడిగిందే తడవు నిధులు మంజూరు చేయడం వల్ల మోటార్లు నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ జిల్లాకే కాదు ఈ రాష్టానికి మేము ఎంత చేయగలుగుతామో ,ప్రజల కోరుకున్న పనులను చేసి చూపెడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేసేందుకు ఆరు నెలల్లో మూడు నెలలు ఎన్నికలకె పోయాయని ,అందులో ప్రభుత్వం మంత్రుల సర్దుబాటుకు సరిపోయిందని ,ఇక పరిపాలన మొదలైందని ,ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మనం కొత్త ఇంటికి వెళ్లి కాపురం చేయడానికి ఎంతసమయం పట్టిందో ,అలాగే మేము కట్టిన ఇంటిని కూల్చిన పరిస్థితి లో ప్రభుత్వం లోకి వచ్చామని ,అలాంటి ఇంటిని బాగు చేసిన ఇంట్లో కాపురం సాగాలంటే కొంత సమయం పడుతుందని, కష్టంగా నైనా మీరిచ్చిన మనోధైర్యంతో తప్పకుండా ఈ జిల్లాలో ఉన్నటువంటి అన్ని సమస్యల పరిష్కారం కోసం మేము ముగ్గురం మంత్రులతో పాటు అర్జునుడిలా ఉన్న ఇంచార్జి మంత్రి వెంకటరెడ్డి సహాయ సహకారాలతో జాతీయ రహదారులు పూర్తి చేయడంతో పాటు, ఈ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని పాలేరు కు తీసుకెళ్లే మహాత్ భాగ్యమైన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ,మొన్న భట్టి మాట్లాడుతూ డబ్బులన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాఖకే వెతున్నాయని పేర్కొనడంతో... నేను అయ్యా మ శాఖకు ఎం రావట్లేదయ్య రైతుల సంక్షేమం కోసం వెళ్తున్నాయని ,రైతుల కష్టాలు తీర్చేందుకు మీరిచ్చిన హామీ మేరకు రైతు రుణాల మాఫీ చేస్తున్నారని, పంట రుణాలు నిజమైన రైతులకే దక్కలాని, రైతుల సూచనల మేరకు రైతు రుణమాఫీ అందిస్తామని ,నా ఆధీనంలో ఉన్న ఆయిల్ పామ్ ను విస్తరించి ,కొత్తగూడెం జిల్లా లోనే పామ్ ఆయిల్ ఉందనే పరిస్థితులు తీసుకొచ్చి దేశంలోనే జిల్లాను ముందుంచుతానని తెలిపారు.

**ఇచ్చిన 6 గ్యారింటిలలో, ఇప్పటికే ఐదు గ్యారంటీలు పూర్తి చేసాం మంత్రి: పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఎపుడు కొత్తగూడెం వచ్చిన తాగు నీటి సమస్య ఉండేదని ,గత ప్రభుత్వం తాగు నీటి సమస్య పై మాటలు చెప్పిందే తప్ప ప్రజల తాగునీటి సమస్యను తీర్చలేక పోయిందని, పేదల ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రజల తాగు నీటి సమస్య ను శాశ్వతంగా పరిష్కరించేందుకు సుమారు రూ. 125కోట్ల రూపాయలతో సమస్యను పరిష్కరించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీద శంకుస్థాపనకు చేసుకున్నామని, ఇలాగే ఇంకా కొన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలకు ,అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఇస్తూ ,ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు ప్రకటించి ఇప్పటికే ఐదు గ్యారంటీల హామీని పూర్తి చేశామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు31వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీకి వెచ్చిస్తోదని, సీతారామ ప్రాజెక్టును ప్రారంభించిన దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు నల్లగొండ జిల్లాలోని పంట పొలాలను సస్యశ్యామలం చేయడం కోసం లిఫ్ట్ ఏర్పాటు చేస్తే రాజకీయ లబ్ది కోసం ,ధన లబ్ది కోసం గత ప్రభుత్వం ఆ లిఫ్ట్ ల పెరు మార్చి కొత్త పెరు పెట్టడమే కాకుండా, దొరికినంత అప్పు చేసి , దొరికిన అప్పులో దండుకొని 9.వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వకుండా , కనీసం మోటర్లకు కూడా ప్రారంభించలేదని , పేదోడి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ మోటర్లకు ప్రారంభించి ఇప్పుడే నీళ్లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, తప్పకుండా రైతులను రాజు చేస్తామన్న ఈ ప్రభుత్వం, ఇందిరమ్మ కలలను నిజం చేస్తాంమన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పకుండా అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు.

**ఇక నుంచి మంచి నీరు రావట్లేదని ఆడపడుచుల ఆక్రందనలు వినపడకుండా కృషి ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం పాల్వంచ పట్టణాలను కలిపి మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని ,ఖమ్మం కంటే కొత్తగూడెం పెద్ద నగరం అని, అది ఇప్పుడు కొంత దెబ్బతిందని, 3లక్షలకు పైగా జనాభా ఉన్న జిల్లా కొత్తగూడెం అని ,కొత్తగూడెం కు అన్ని అర్హతలున్నాయని,రాష్ట్ర మంత్రులు కార్పొరేషన్ ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. పాల్వంచ పట్టణంలో 800 మెగా వాట్ల పవార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, గతంలో కెటిపిఎస్ లో 4దశల విద్యుత్ కర్మాగారాలు మూత పడ్డాయని ,అదే స్థలంలో కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయాలని ,అందుకు అక్కడ పుష్కలంగా భూమి ఉందని ,కావాల్సిన నీళ్లు ,బొగ్గు , రైల్వే ట్రాక్ ఉందని ,తక్కువ ఖర్చుతో పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయవచ్చు అని, దానికి మంత్రి భట్టి అంగీకరించారని, కొత్తగూడెం పాల్వంచ లో సర్వే నెంబర్ల సమస్య ఉందని, ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి తో చర్చించడం జరిగిందని , త్వరలో దీనిపై చర్చిద్దామని అన్నారని, అలాగే సీతా రామ ప్రాజెక్టు ద్వారా కొత్తగూడెం కు రావాల్సిన వాటా దక్కలేదని ,ఈ విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని, వెంకట్ రెడ్డి మన జిల్లాకు ఇంచార్జి మంత్రిగా రావడం సంతోషకారమని , ఇప్పటి వరకు కొత్తగూడెం నియోజకవర్గానికి బై పాస్ రోడ్డు లేదని, మంత్రులు బై పాస్ రోడ్డు కు చొరవ చూపాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గానికి ఒక ఐటి హబ్ ఏర్పాటు కు సింగరేణి సిఎండి తో మాట్లాడడం జరిగిందని, ఉప ముఖ్యమంత్రి ఒక మాట చెప్తే ఏర్పాటు సాధ్యమని ఆయన సూచించారని, కొంత మంది ఇది గత ప్రభుత్వం లో వచ్చిన స్కిం అని ఆరోపిస్తున్నారని ,ఇది గత సంవత్సరం లో వచ్చినా ,గవర్నెన్స్ ప్రకారం ఇప్పటి ప్రభుత్వాలు పని చేస్తూనే ఉంటాయని, వాటి వడ్డీలు కట్టేది ఇప్పుడున్న ప్రభుత్వమేనని, ఇక నుంచి మంచి నీరు రావట్లేదని ఆడపడుచుల ఆక్రందనలు వినపడకుండా ఉండేందుకు శయా శక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు డా. తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం..

**- ఇద్దరు జిల్లా అధికారులను సస్పెండ్**
**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్-27 అక్షరం న్యూస్:** పెద్దపెల్లి జిల్లా భూగర్భ జల శాఖ అధికారిగా పనిచేస్తున్న కే.రవి శంకర్, జిల్లా ఆడిట్ అధికారిగా పనిచేస్తున్న ఎం. సురేష్ బాబు లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,జిల్లా భూగర్భ జల అధికారి, జిల్లా ఆడిట్ అధికారులు ముందస్తు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం గమనించారు.

బయోమెట్రిక్ అటెండెన్స్, సంబంధిత కార్యాలయాల హాజరు రిజిస్టార్లను పరిశీలిస్తే గత 10 రోజులుగా ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరవుతున్నట్లు, విధుల నిర్వహణ పట్ల జిల్లా అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా సదరు కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది కూడా కార్యాలయాల వేళల్లో అందుబాటులో ఉండకుండా కలెక్టరేట్ ప్రాంగణంలో సంచరించడం కలెక్టర్ గమనించారు.

గతంలో వార్తా పత్రికలలో సంబంధిత శాఖలకు సంబంధించి వచ్చిన ప్రతికూల వార్తలు పరిశీలించి విధి నిర్వహణ మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేయాలని కలెక్టర్ నిర్ణయించారు.

అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న బి.ఉమాదేవికి జిల్లా భూగర్భ జిల్లా అధికారి ఛార్జ్ అప్పగించాలని, అదే విధంగా అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.రవి బాబుకు జిల్లా ఆడిట్ అధికారి ఛార్జ్ అప్పజెప్పాలని ఆదేశించారు.

సంబంధిత జిల్లా అధికారులపై విచారణ పూర్తయ్యే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలులేదని జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## బయ్యారం ఉక్కు.. తెలంగాణ హక్కు..



**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయంలో విభజన చట్టంలో స్పష్టంగా ఉన్న స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కు ప్రభుత్వాలు సుముఖంగా లేవని స్పష్టంగా అర్థం అయింది. బయ్యారం మండలం చర్లపల్లి, సమీపంలోని పెద్దగుట్ట తోపాటు, రామచంద్రపురం, మొట్ల తిమ్మాపురం, అటవీ ప్రాంతంలో 60ప్లస్ శాతం ఇనుప ఖనిజ నిక్షేపాలు అపారంగా ఉన్నాయి. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో జాప్యం చేయడంలో అర్థం లేదని ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు. బయ్యారంలో మొట్టమొదట 1954లోనే మైనింగ్ ప్రారంభమై 1969వరకు కొనసాగింది. అప్పట్లోనే ఇక్కడి ఖనిజం రష్య, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి చేశారని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. అబద్దాలను అందంగా చెప్పి ఓట్లు వేయించుకుంటే, ఇక్కడి ప్రజలు నమ్మరని అంటున్నారు. ఇప్పటికైనా బయ్యారం ఉక్కు బిక్ష కాదు హక్కు గా భావించి ఉక్కు పరిశ్రమ డిమాండ్ ను నెరవేర్చాలని జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి రోజువారి లక్ష్యం ఏర్పరచుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్లు, ఆర్డీవోలు తమ తమ లాగిన్ లో ఉన్న ఫైళ్ల పరిశీలన త్వరితగతిన పూర్తికి ఆదేశాలు ఇచ్చి, రోజువారి పరిష్కార పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. తహశీల్దార్ల పరిశీలన తర్వాత ఆర్డీవోల లాగిన్, అక్కడి నుండి అదనపు కలెక్టర్ లాగిన్ కి వస్తాయని, ఫిజికల్ ఫైళ్ల పరిశీలన చేసి, కలెక్టర్ కు పరిష్కారానికి ఫార్వార్డ్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు



**ఖమ్మం/తల్లాడ జూన్ 27 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన జక్కుల సైదులు- దేవకమ్మ ల మనవరాలు, జక్కుల వెంకటనారాయణ- ఉమ శ్రీ ల కూతురు చి. మనస్విని కు పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిన్నారి ని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అక్కడకు విచ్చేసిన యాదవ కుల బంధువులును ఆప్యాయంగా పలకరించి న సందర్భంలో గొర్రెల స్కాం ప్రస్తావన గురించి మరియు కట్టిన డిడిల ప్రస్తావన గురించి మాట్లాడుతూ దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వీటి పై విచారణ కొనసాగుతుందని, జిల్లాల రిపోర్టులు ఏసీబీ ఈడి శాఖలు పరిశీలిస్తున్నాయని, విచారణ తదనంతరం గొర్రెల స్కాంపై ఒక క్లారిటీ వస్తుందని,దీని వెనకాల ఉన్న అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను కూడా విచారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విచారణ అనంతరం కురుమ యాదవులకు రుణాల ప్రక్రియను ప్రభుత్వం వేరే తీరుగా ప్రకటించే అవకాశం ఉందని, ప్రస్తుతం డీడీల డబ్బులు తిరిగి తీసుకోవచ్చని వాటికి సంబంధించిన ఆధార్, పాస్ బుక్, డబ్బులు కట్టిన రసీదు, జిరాక్స్ మరియు దరఖాస్తును జిల్లా పశుసంవర్ధక శాఖ శాఖ కార్యాలయంలో ఇచ్చి నట్లయితే డబ్బులు మీ ఖాతాలో జమ చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల బ్రహ్మయ్య, మురారి నర్సయ్య, దేవరాజు, శీలం పుల్లయ్య పచ్చిపాల నరేష్, మార్గం లక్ష్మీనారాయణ, బుర్ర ముత్తయ్య రసాల మోహన్ రావు తదితర యాదవ బంధువులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కు వినతి పత్రం అందజేసిన జడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూన్ 27 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాకు నూతన బాధ్యతలు చేపడుతున్న శ్రీ హర్ష ను కాల్వ శ్రీరాంపూర్ మండల జడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం ఎస్ ఆర్ ఎస్ పి కాకతీయ కెనాల్ రేవెల్లె ఎస్ కే ఎల్ ద్వారా హుస్సేన్ మియా వాగు పరివాహక ప్రాంత రైతంగానికి నీరు అందించడం కోసం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి కలెక్టర్ తో మాట్లాడుతూ హుసేన్ మియా వాగు చివరి ఆయకట్టు కాల్వ శ్రీరాంపూర్ మండలం రైతాంగానికి త్రాగు నీరు మరియు పంట పొలాలకు నీరు అందటం లేదు. కావున దీని పరిష్కారం గురించి గత కొన్ని సంవత్సరాలుగా రైతులు పంటలు వెయ్యడం పంటలు ఎండి పోవడం జరుగుతుందన్నారు. కావున పెద్దపల్లి, సుల్తానాబాద్, జూలపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండల రైతులను దృష్టిలో వుంచుకొని దదాపు 35000 వెయ్యిలా ఎకరాల ఆయకట్టు ప్రాంతం ఎండాకాలం ఎండిపోవడం జరుగుతుందని. కావున ఇట్టి రైతాంగాని దృష్టిలో పెట్టుకొని ఎస్సార్ ఎస్పి కాకతీయ కెనాల్ రెవేల్లె ఎస్ కే ఎల్ ద్వారా పెద్దపూర్ చెరువు లోకి శాశ్వితంగా నీరు అందించి పెద్దపూర్ మత్తడి ద్వార హుసేన్ మియా వాగు చివరి ఆయకట్టు కాల్వ శ్రీరాంపూర్ మండల రైతాంగాని ఆదుకునే విధంగా రైతాంగము పక్షాన కోరడం జరిగింది.

# కొత్తపేట రామాలయ రిజిస్ట్రేషన్ రద్దుపరిచిన ఎండోమెంట్ శాఖ

**- ప్రజాభిప్రాయం మేరకే తిరిగి గంధంపల్లి రామాలయం రిజిస్ట్రేషన్**

**- ఊరు పేరు కనుమరుగైపోతుందని స్వభావంతో ఎండోమెంట్ శాఖకు వినతి పత్రం**







**మహబూబాబాద్ /గార్ల /జూన్ 27/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గంధంపల్లి హ్యాబిటేషన్ నందు ఉన్నరామాలయాన్ని కొత్తపేట రామాలయం గా నోటీసు జారీ చేయగా కొంతమంది గ్రామ పెద్దలు ఊరు పేరు కనుమరుగైపోతుందని స్వభావంతో కొత్తపేట రామాలయం అని నోటీసులు జారీ కావటం వల్ల తప్పుగా భావించి కచ్చితంగా గంధంపల్లిలో ఉన్న రామాలయాన్ని గంధంపల్లి నామకరణం కావాలని నిర్ణయించి ఊరు ప్రజల సంతకాల సేకరణ చేయడం జరిగింది . గత వారం పది రోజుల కిందట వచ్చిన కొత్తపేట రామాలయం రిజిస్ట్రేషన్ రద్దు పరచాలని గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు ఈ విషయాన్ని ఎండోమెంట్ శాఖకు తెలియజేసి వినతి పత్రం అందించడం జరిగింది. అందించిన వెంటనే దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు ఆ వినతి పత్రంమేరకు స్పందించిగంధంపల్లిలో ఉన్న రామాలయాన్ని సందర్శించి ఊరు పేరు మారవలనే స్వభావం మాది కాదని కొత్తపేట గ్రామపంచాయతీ నుండి కొంతమంది పెద్దల నిర్ణయం మేరకే ఆ నోటీసు జారీ చేయడం జరిగిందని ఇప్పుడు గంధంపల్లి పేరును మెన్షన్ చేయడంలో మాకు ఎలాంటి అభిప్రాయం లేదని గంధంపల్లి రామాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు ప్రజల అభిప్రాయం మేరకు గుడిని రిజిస్ట్రేషన్ చేస్తామని ఎండోమెంట్ శాఖలో సెకండ్ ఆర్ఐ గా పని చేస్తున్న కవిత తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ శాఖ సెకండ్ ఆర్ఐ కవిత,గంధంపల్లి గ్రామ పెద్దలు రామయ్య, చల్ల కృష్ణ, రావూరి గోపి, భూక్య ప్రవీణ్, పంతులు, రావూరి శరత్, తమ్మిశెట్టి శ్రీను, బొమ్మ కంటి రాంబాబు, కొల్లిపాక రవి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు



**- ట్రాఫిక్ ఏసీపీ**

**ఖమ్మం/తల్లాడ జూన్ 27 (అక్షరంన్యూస్):** ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లు వాహనాలు డ్రైవింగ్ చేయవద్దని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. నగరంలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో అధిక సంఖ్యలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఈరోజు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని రిక్కబజర్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని రోడ్డు ప్రమాదంలో ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని, తమ పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు,వాహనాల యజమానులకు సూచించారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మైనర్లు తెలిసి తెలియని డ్రైవింగ్ తో జరుగుతున్న ప్రమాదాలు దృష్టిలో ఉంచుకొని మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా వ్యవహరిస్తు...మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై, వాహనాలు ఇస్తూ ప్రోత్సాహిస్తున్న తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతున్నారు.కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్, పాల్గొన్నారు.



# ప్రతి ఫిర్యాదుపై స్పందించాలి...








**- పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి...**
**- సమస్యలు పరిష్కరించే వరకు ఫిర్యాదుదారులకు జవాబుదారిగా ఉండాలి...**
**- పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలి...**
**- పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు ను ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలి...**
**- గ్రామాలలో ప్రతి సమాచారం సిబ్బందికి తెలిసుండాలి...**
**- గార్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 27/అక్షరం న్యూస్:** పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రి చేసి, ఫిర్యాదు దారులకు రిసిప్ట్ ఇవ్వాలని, మరియు వచ్చిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ పోలీస్ అధికారులను, సిబ్బందినీ ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గార్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించి,స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను, మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5%వా% అమలు తీరును పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను, గదులను, రికార్డులను ఎవరి పరిధిలో వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖి చేశారు, రికార్డులను ఏ రోజుకు ఆ రోజు పెండింగ్ లేకుండా అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని ఎస్సై కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ సిబ్బందితో మాట్లాడుతూ,పోలీస్ స్టేషన్ నందు 5%వా% ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయో తెలుసుకొని ,ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రోజు పాయింట్ బుక్స్ లను విజిట్ చేయలని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. రిసెప్షన్ సిబ్బంది విధులను పరిశీలించారు పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు ను ఆన్లైన్ లో ఎంట్రీ చేసి పిర్యాదు దారులకు రీసిప్ట్ ఇవ్వాలని సూచించారు. గ్రామాలలో గొడవలు , అక్రమ రవాణా కు సంబంధించిన ప్రతి సమాచారం ముందస్తుగా తెలుసుకొని ఉండాలని,సీసీటీఎన్ఎస్ అప్లికేషన్ పై ఎప్పటికప్పుడు డాక్యుమెంట్స్ ను అప్లోడ్ చేయలని సూచించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు,గార్ల బయ్యారం సీఐ రవి కుమార్, గార్ల ఎస్.ఐ జీనత్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా కీసరి తిరుపతి



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 27 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ పాల ఉత్పత్తి దారుల సంస్థ 21 వ వార్షిక మహాసభ ను పాశం లక్ష్మి అధ్యక్షతన డైరీ రూట్ సూపర్వైజర్ మల్లారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.సంఘ కార్యదర్శి గుడాల మహేష్ సంఘం యొక్క వార్షిక ఆదాయ వ్యయ ఖర్చులను వివరించారు.అనంతరం ఎన్నికల అధికారి పర్యవేక్షణలో రెండు పురుష పాలకవర్గ సభ్యుల ఎన్నికల జరుపగా గొల్లేన సది, బొబ్బిలి మల్లయ్య ఎన్నికయ్యారు.అనంతరం అధ్యక్షునిగా కీసరి తిరుపతి ని నియమించారు.ఈ సందర్భంగా కీసరి తిరుపతి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాలకవర్గ సభ్యులకు పాడి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆవు పాలలో అత్యధిక పాలు పోసిన ప్రథమ బహుమతి సింగిరెడ్డి రాఘవరెడ్డి కి, ద్వితీయ బహుమతి న్యాలం లక్ష్మయ్య కు, గేదె పాలలో ప్రథమ బహుమతి పున్నం కనకయ్య కు, ద్వితీయ బహుమతి గుడాల కొమురయ్య కు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుప్పాల కనకయ్య, పాలకవర్గ సభ్యులు చెన్నాడి కిషన్ రెడ్డి, రాగుల ఉషయ్య, బొబ్బిలి రాజయ్య, మామిడి ఎల్లయ్య, పాశం లక్ష్మి, మోకాళ్ళ మల్లవ్వ పాడి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సరి అయిన పత్రాలు లేని వాహనాలు నడుపుతే చట్టపరమైన చర్యలు

**- ఎస్సై అశోక్ రెడ్డి**



**ఓదెల/పెద్దపల్లి 27(అక్షరం న్యూస్ ):** ఓదెల మండలంలోని కనకర్తి గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించి పలు వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై జి అశోక్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు సరైనటువంటి పత్రాలు లైసెన్స్ ఇన్సూరెన్స్ హెల్మెట్ తప్పనిసరి ఉండాలని అదేవిధంగా సక్రమమైనటువంటి నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వాహనాలను కూడా సీల్ చేయడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా ముఖ్యంగా వాహనం నడిపే వాహనదారులు మద్యం సేవించి వాహనాన్ని నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని అన్నారు అభద్రతా భావంతో మద్యం సేవించి వాహనం నడిపితే ప్రాణాలు పోయి తమ కుటుంబాలకు తీరనిలోటు జరిగే అవకాశం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుధాకర్ పోలీస్ సిబ్బంది శంకర్ శివకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎంపీటీసీ చేయూత



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూన్ 27 అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ, తెలంగాణ ఉద్యమకారుడు జనగామ రవి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన గడ్డం భూమేష్ ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన విషయం తెలిసిందే. వారి కుటుంబం పేదరికం కావడంతో ఉండడానికి గృహం లేకపోవడంతో వారి యొక్క కుటుంబ సమస్యను అర్థం చేసుకొని తనకు తోచినంత మృతుని కుమార్తెకు ఆర్థిక సహాయాన్ని అందించి మృతుని భార్యకు భరోసా కల్పించారు.